WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguj yothidaily.com
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
తెలుగు జ్యోతి అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలుబడుతున్న తెలుగు దినపత్రికలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గాల వారిగా ఆర్సి ఇన్చార్జీలు మండలాల వారీగా విలేకరులు కావలెను అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి...?
97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 24 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం 9 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00
PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



## ఇజ్రాయెల్ పై చర్యలు నిలిపివేస్తున్నాం

- ఇరాన్ కీలక ప్రకటన
- ఇరు దేశాల మధ్య క్షిపణి దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే నిర్ణయం
- లెబనాన్‌లో దాడులు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ హెచ్చరిక
- ఉద్రిక్తతలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల స్పందన
- అమెరికా జోక్యంతో కాల్పుల విరమణకు ఇరుపక్షాలు అంగీకారం



## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

- కేంద్రమంత్రి పీయూష్ గోయెల్
- గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి
- అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది




# కేంద్రంపై సమరమే

## విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

- విపక్ష 'ఇండియా' కూటమి నిర్ణయం..
- 'ఎస్ఐఆర్'లో అక్రమాలపై సీజేఐకి లేఖ రాయాలని నిర్ణయం
- ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి కీలక సమావేశం
- ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయం
- ఇకపై రెండు నెలలకోసారి కూటమి భేటీ.. తదుపరి భేటీ హైదరాబాద్‌లో..
- ఐక్యతను బలోపేతం చేసుకోవాలి: ఖర్గే

న్యూఢిల్లీ

నరేంద్ర మోదీ ప్రభుత్వంపై విపక్ష 'ఇండియా'కూటమి సమరశంఖం పూరించింది. మోదీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను గట్టిగా తిప్పికొట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం సాగించాలని నిర్ణయించింది. నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కూటమి నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసుగులో సాగుతున్న ఓట్ల లూటీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఇండియా కూటమి సమావేశం రెండేళ్ల విరామం తర్వాత సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగింది. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలపై భవిష్యత్ పోరాట కార్యాచరణపై రెండున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. విపక్షాల ఐక్యతను చాటుతూ - మిగతా5లో

## తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు



# చర్చకు సిద్ధమా!

- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు కట్టి పేద ప్రజలకు ఇస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి
- దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి
- నివాస అనుకూల నగరం హైదరాబాద్
- పాలనా సమన్వయం కోసమే జీహెచ్ఎంసీని 3 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు
- మోదీ ఏం చేశారో? నేనేం చేశానో చర్చకు సిద్ధం: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:


ఔటర్ రింగు రోడ్డు లోపలి 1.34 కోట్ల మందికి మౌలిక వసతుల కల్పన, ఇతర అంశాల్లో పాలనా సమన్వయం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సైబరాబాద్‌లో రూ. 1,674.74 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయాలు మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సైబరాబాద్‌లో అనేక ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే వెళ్తున్నాయని చెప్పారు. "దేశంలోని ప్రధాన నగరాలైన దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయి. ఈ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. - మిగతా3లో

# 'జూన్' మాసం వెరీ కాస్ట్లీ?!

ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో సతమతమవుతున్న రైతన్నలు

పిల్లల పాఠశాలల ఖర్చులతో ఉక్కిరిబిక్కిరవుతున్న తల్లిదండ్రులు

జూన్ నెలలోని ఖర్చుల సమస్యలను అధిగమించేందుకు నిపుణులు ఇచ్చే సలహాలివే



హైదరాబాద్

ప్రతి ఏటా జూన్ నెల వచ్చిదంటే చాలు పిల్లల చదువుల ఖర్చులతో తల్లిదండ్రులు, బదిలీల ఖర్చులతో ఉద్యోగులు పడే బాధలు, ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో రైతులు పడే అవస్థలు మాటల్లో చెప్పలేము. దీనిని ఉద్దేశించి అనేక మంది ముందు నుంచే ప్రణాళికలు వేసుకుంటారు. ఇలా చేసే వారికి ఇబ్బందులు తక్కువగానే ఉంటాయి. అయితే ప్రణాళిక లేనివారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు మాత్రం 'అమ్మో జూన్' అనే పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవి ఎండల నుంచి ఉపశమనం లభించింది అనుకునేలోపు అనేక రకాల ఖర్చుల భారంతో నెల మొత్తం ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే ఈ కష్టాలను సులువుగా అధిగమించొచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఎలా ప్లాన్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు, ఉపాధి శ్రామికులు, - మిగతా3లో

## 2028నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం

- బొగ్గు వినియోగంలో చైనా, భారత్‌లదే పైచేయి



హైదరాబాద్

యూపీఏ పాలనలో అవినీతిమయంగా ఉన్న కోల్ సెక్టార్‌ను 12 ఏళ్లలో అనేక సంస్కరణలతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ఎఫ్?ఎన్?సీసీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన బొగ్గు గనులశాఖకు సంబంధించి - మిగతా3లో

# చేగూర్ గ్రామసభతో సమస్యలకు పరిష్కారం





-- గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఎమ్మార్వో సైదులు, సిఐ ప్రసాద్

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామసభలు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికలుగా నిలుస్తాయని ఎమ్మార్వో సైదులు, సర్పంచ్ మంకాల శ్రీశైలం, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ సందర్భంగా సోమవారం చేగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ మంకాల శ్రీశైలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామస్తులు తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామసభలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి అంశాల్లో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్య మవుతుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామా ల్లో భద్రత, ట్రాఫిక్ అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు గ్రామసభలో పచ్చదనం పెంపు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, సాగునీటి వసతులు, ఉపాధి హామీ పనులు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేగూరులో ఘనంగా ముగిసిన CJPL సీజన్-6





విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 8** నందిగామ మండల పరిధిలోని చేగూర్, గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్వహించిన చేగూర్ జూనియర్ ప్రీమియర్ లీగ్ సీజన్-6 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై, బెంగళూరు జట్లు తలపడగా మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించింది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న కెప్టెన్ వెంకట్ చారి నాయకత్వంలోని బెంగళూరు జట్టు విజేతగా నిలిచి విన్నర్స్ కప్‌తో పాటు రూ.10 వేల నగదు బహుమతిని కైవసం చేసుకుంది. కెప్టెన్ వంశీ సారథ్యంలోని చెన్నై జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.5 వేల నగదు బహుమతిని అందుకుంది. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్, వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, వార్డు సభ్యులు మాన్క సురేష్, కావలి భీమయ్య, మంచనపల్లి భాస్కర్, సోలిపేట శ్రీనివాస్, ఎండి ఖలీద్, పబ్బె ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బె రవి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను అభినందించారు. గ్రామీణ క్రీడా సంస్కృతికి ప్రతీకగా నిలిచిన జజీూరా సీజన్ -6 విజయవంతంగా ముగియడంతో క్రీడాకారులు, యువతలో ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు.

# అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలి డిసిపి శిరీష రాఘువేంద్ర




ఎస్‌బి పల్లిలో ప్రత్యేక గ్రామసభలో అవగాహన కార్యక్రమం గ్రామస్తులు

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 8** ఎస్ బి పల్లి గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి నేరాల నివారణలో భాగస్వాములు కావాలని షాద్ నగర్ డిసిపి సి. శిరీష రాఘువేంద్ర ప్రజలకు సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కొత్తూరు మండలంలోని ఎస్‌బి పల్లిలో సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. ఇటీవల చోటుచేసుకుంటున్న చోరీల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బంధువుల ఇళ్లకు లేదా శుభకార్యాలకు వెళ్లే సమయంలో విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై చట్టపంమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ సభలో ప్రజల సమస్యలు, భద్రతా అంశాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చిం చారు. కార్యక్రమంలో సిఐ నరసయ్య, డిప్యూటీ తహ సీల్దార్ జంగయ్య, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ మెంబర్ లింగారం సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడ్వకేట్ బుడుగు విజయ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్... పోలీసుల కేసు నమోదు



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆదివారం నాడు ఉదయం8:30 గంటల నుంచి ఓ బాలిక కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమదాలవలస ఎస్సై సనపల బాలరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసులు వివరాలు మేరకు.. ఆమదాలవలస మున్సిపాలిటీ మెట్టెక్కి వలస పరిధిలో ఉన్న మండల వీధి కి చెందిన మండల నిలమణి (17) ఇంటికి రాలేదని, ఆ తర్వాత నుంచి అతని మొబైల్ స్విచ్ ఆఫ్ ఉండడంతో కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారన్నారు. ఎటువంటి సమాచారం లభించకపోవడం తో పోలీసు స్టేషన్ లో అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఎటువంటి సమాచారం ఉన్నట్లయితే తెలియచేయాలని ఆమదాలవలస ఎస్ ఐ బాలరాజు తెలిపారు.

## కిడ్నీ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయిలు ఆర్థిక చేయూత

చేయూత స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో



**తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం** కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శ్రీకాకుళం లోని కిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర వైద్య చికిత్స పొందుతున్న సుధాకర్ ను ఆదుకునేందుకు కాకినాడ చేయూత సంస్థ ముందుకొచ్చింది... ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం చేయూత సభ్యులు మరియు దాతల నుండి రూ. 1,00,000(ఒక లక్షా రూపాయలు) విరాళాలు సేకరించినట్లు చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.యం. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .. శ్రీకాకుళం కిమ్స్ లో చికిత్స పొందుతున్న సుధాకర్ ను పరామర్శించిన రవికుమార్ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కు ను అందచేశారు...ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు,ఈ సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్న కిమ్స్ యాజమాన్యాన్ని,డా.బెందాలం. గౌతమీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం చేయూత సంస్థ ఇంచార్జ్ గురుగుబెల్లి. భాస్కరరావు, కరీమీ రాజేశ్వరరావు,బోణిగి. శ్యాంకుమార్ ,అంపోలు. షణ్ముఖరావు, తుని నియోజకవర్గం ఇంచార్జి శ్రీరామ్, సుభాన్, తోట స్వామి, వరహాలురావు, సభ్యులు పవన్, సత్య, భార్గవ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూన్ 8:** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆనంద్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మారబోయిన భిక్షపతి యాదవ్, ఆయన తనయుడు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శేరిలింగంపల్లి ఇంచార్జ్ ఎమ్. రవికుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ, తన పదవిలో మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగగా, పలువురు బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ






**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**జే సుదర్శన్ గౌడ్ 8,9,10 వార్డు గ్రామసభలు ఘనంగా నిర్వహణ,**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 8** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రత్యేక వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మున్సిపల్ కమిషనర్ బాలాజీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని 8,9,10 వార్డు స్థాయిలోనే పరిష్కరించడం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమే వార్డు సభల ప్రధాన లక్ష్యమని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల పూడికతీత, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద తడి, పొడి, శానిటరీ చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే భూగర్భ జలాల సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.వైద్యాధికారి దీప్తి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సురక్షిత తాగునీటి వినియోగం అత్యవసరమని తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు దేవేందర్ ముదిరాజ్, జగన్, నాగరాజు చారి, చిల్కామరి నరసింహ, సుమన్, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు జ్యోతి -- ఫాలోఅప్ ప్రత్యేక కథనం

**తెలుగు జ్యోతి' కథనానికి సత్వర స్పందన**

**24 గంటల్లోనే కదిలిన యంత్రాంగం -- మురుగు సమస్యకు పరిష్కారం**

**ఆర్.ఓ మనోహర్, శానిటేషన్ సూపర్‌వైజర్ ముజీబ్ సేవలకు స్థానికుల ప్రశంసలు**





**అమీన్‌పూర్, జూన్ 8: తెలుగు జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఫలితాలు ఎంత వేగంగా వస్తాయో అమీన్‌పూర్‌లో మరోసారి రుజువైంది. తెలుగు జ్యోతి దినపత్రికలో జూన్ 6న ప్రచురితమైన "అమీన్‌పూర్‌లో మురుగు నీటి ప్రవాహం.. పట్టించుకోని అధికారులపై స్థానికుల ఆగ్రహం"కథనానికి అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్, అమీన్‌పూర్ సర్కిల్-47లో ఉన్న నరేందర్ నగర్, నవ్య నగర్ కాలనీల సమీప ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ సమస్యను పత్రిక వెలుగులోకి తీసుకురాగానే ఆర్.ఓ మనోహర్వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆయన సూచనల మేరకు శానిటేషన్ సూపర్‌వైజర్ ముజీబ్ స్వయంగా క్షేత్రస్థాయికి చేరుకుని పారిశుధ్య సిబ్బందితో కలిసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. మురుగు కాలువలో పేరుకుపోయిన పూడిక, చెత్తను పూర్తిగా తొలగించి, రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని శుభ్రం చేయించారు. దీంతో విద్యార్థులు, వాహనదారులు, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజా సమస్యపై పత్రికలో వార్త వచ్చిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ఆర్.ఓ మనోహర్ గారికి, ఎండలో సైతం స్వయంగా పనులను పర్యవేక్షించిన సూపర్‌వైజర్ ముజీబ్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అధికారుల ఈ స్పందన మాకు కొత్త భరోసాను కల్పించింది"లిలి అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి వెంటనే స్పందించిన అధికారుల పనితీరును కాలనీవాసులు అభినందించారు. ఇదే చొరవతో భవిష్యత్తులో కూడా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కోరారు.

# వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే : నిశ్శబ్ద లక్షణాల నుంచి స్మార్టెస్ట్ చికిత్స వరకు డా. సుబోధ్ రాజు

**డైరెక్టర్ హెచ్ వో డి, న్యూరోసర్జరీ, ఏ ఐ జి హాస్పిటల్స్ గ్రూప్..**

**తెలుగుజ్యోతి, గచ్చిబౌలి జూన్ 8:** ప్రతి సంవత్సరం జూన్ 8వ తేదీన నిర్వహించే వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే మనకు ఒక ముఖ్యమైన సందేశం ఇస్తుంది మెదడు కట్టుకు ప్రారంభ గుర్తింపు, సకాలంలో రోగనిర్ధారణ మరియు అధునాతన చికిత్స అత్యంత కీలకం.భారతదేశంలో మెదడు మరియు సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ ట్యూమర్ల భారం క్రమంగా పెరుగుతోంది. గ్లోబో కాన్ 2022 అంచనాల ప్రకారం, భారతదేశంలో 32,000కి పైగా కొత్త మెదడు, సి ఎన్ ఎస్ క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి మరియు సుమారు 28,000 మరణాలు సంభవించాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలో మొత్తం క్యాన్సర్ భారం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందువల్ల అవగాహన మరియు ప్రత్యేక చికిత్సకు ప్రాప్యత మరింత ముఖ్యం అవుతోంది.మెదడు ట్యూమర్లు అన్ని వయసుల వారినీ ప్రభావితం చేయవచ్చు. అవి సౌమ్య (బెనైన్) లేదా ప్రాణాంతక (మాలిగ్నెంట్) కావచ్చు, నెమ్మదిగా పెరిగేవి లేదా వేగంగా వ్యాపించేవి కావచ్చు. కానీ సౌమ్య ట్యూమర్ కూడా మెదడులోని కీలక ప్రాంతాలపై ఒత్తిడి చేస్తే ప్రమాదకరం కావచ్చు. ప్రధాన సవాలు ప్రారంభ లక్షణాలు తరచుగా స్ట్రెస్, మైగ్రేన్, వయసు సంబంధిత సమస్యలు లేదా జీవనశైలి వల్ల వచ్చే అలసటగా తప్పుగా భావించి విస్మరించబడతాయి.ఎప్పుడూ విస్మరించకూడని రెడ్ ఫ్లాగ్స్ (హెచ్చరిక సంకేతాలు) కొత్తగా వచ్చి, నిరంతరం ఉండి, క్రమంగా తీవ్రతరం అయ్యే తలనొప్పి (ముఖ్యంగా ఉదయం ఎక్కువగా ఉంటే)పెద్దవారిలో మొదటిసారి వచ్చే సీజర్ (మూర్ఛ) కారణం లేని పదేపదే వాంతులు. మసక దృష్టి లేదా డబుల్ విజన్ వినికిడి నష్టం, సమతుల్యత లోపం శరీరం ఒకవైపు బలహీనత లేదా తిమ్మిరు. మాట్లాడటం లో తత్తర, జ్ఞాపక సమస్యలు వ్యక్తిత్వ మార్పులు, కారణం లేని మగత లిముఖ్యం గా భయపడకూడదు, కానీ ఆలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలి. ఆధునిక లిఎం ఆర్ ఐ మరియు సి టి స్కానింగ్‌లు మెదడులోని సమస్యలను త్వరగా గుర్తించి సరైన చికిత్స మార్గం నిర్ణయించడంలో సహాయపడతాయి.ఆశాకిరణం: మెదడు ట్యూమర్ చికిత్సలో భారీ మార్పులు వచ్చాయి. గతంలో ప్రజలు క్రానియోటమీ (పుర్రె తెరవడం) గురించి భయపడేవారు. ఇప్పుడు న్యూరోసర్జరీ చాలా ఖచ్చితమైనది, కనీస ఇన్వేసివ్‌లి మరియు వ్యక్తిగతీకరించినది. ట్యూమర్ రకం, పరిమాణం మరియు స్థానం బట్టి మైక్రోసర్జరీ, ఎండోస్కోపిక్ సర్జరీ, ఇమేజ్-గైడెడ్ నావిగేషన్, ఫోకస్డ్ రేడియేషన్ వంటిలి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ప్రధాన పురోగతి: జాప్ ఎక్స్ న్యూరో రేడియో సర్జరీ వంటి స్టీరియోటాక్టిక్ న్యూరో-రేడియోసర్జరీ. ఇది ఎలాంటి కోత లేకుండా, పుర్రె తెరవకుండా, సబ్-



మిల్లీమీటర్ ఖచ్చితత్వంతో ట్యూమర్‌పై ఫోకస్డ్ రేడియేషన్ అందిస్తుంది. ఎంపిక చేసుకున్న రోగులకు డే-కేర్ చికిత్స, త్వరగా కోలుకోవడం సాధ్యమవుతుంది.ఈ వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందేశం లక్షణాలను త్వరగా గుర్తించండి, నిపుణుల సలహా తీసుకోండి. ఆధునిక సాంకేతికత మెదడు ట్యూమర్ చికిత్సను సురక్షితం, ఖచ్చితం మరియు తక్కువ బాధాకరంగా చేస్తోంది.

## ముఖ్యమంత్రి సార్ పారిశ్రామిక కాలుష్యం నుంచి మమ్మల్ని కాపాడండి






**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 8** నిజాంపేట సర్కిల్ బాచుపల్లి పరిసర ప్రాంతాల్లో బొల్లారం, కాజిపల్లి, జిన్నారం, బొంతపల్లి పాశమైలారం మొదలగు పారిశ్రామిక వాడలలో ఉన్నటువంటి రసాయనిక , ఇతర పరిశ్రమలు పారిశ్రామిక ప్రమాణాలను అనుసరించి శుద్ధి చేయకుండా కాలుష్యాలను వెదజల్లడం వల్ల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నివాసితులు ముఖ్యంగా బాచుపల్లి, మల్లంపేట్, నిజాంపేట్, దుండిగల్, ప్రగతి నగర్, మియాపూర్ ప్రజలు ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు శ్వాసకోశ వ్యాధులతో లోనై ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. ఈ సమస్యపై అనేకమార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి మరియు హ్యూమన్ రైట్స్ కమిషన్ వారికి అనేక పర్యాయములు వందలాది సంతకాలతో ఫిర్యాదు చేయడమైనది తదుపరి కొద్ది రోజులు తాత్కాలిక ఉపశమనం మరల కొద్ది రోజుల తర్వాత మరల పరిశ్రమల వారు కాలుష్యాన్ని వెదజల్లడం జరుగుతుంది. దయచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న హిట్ పాలసీలో ఈ పారిశ్రామిక వాడలను కూడా చేర్చి సమస్యను పూర్తిగా నిర్మూలించవలసిందిగా కోరుతూ జేఏసీ తరపున ముఖ్యమంత్రికి ప్లకార్డులు చేత పట్టుకొని వారి దృష్టికి తీసుకవెల్లి విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో హరితవనం కాలనీ, కె ఆర్ సి ఆర్ కాలనీ, అర్బన్ రైస్ క్లౌడ్ 33, రెయిన్బో కాలనీ, సింహపురి కాలనీ, క్రాంతి నగర్ కాలనీ, సాయి బాలాజీ ఎంక్లేవ్, సాయి అనురాగ్ కాలనీ ల నుండి కంతేటి వెంకట సుబ్బారావు, కొండమ నాయుడు ,సతీష్ ప్రసాద్ రావు ,రవికుమార్ ఆశిష్, నారాయణ శివకాంత్, రాజేంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన "సమన్వయకర్త చింతాడ రవికుమార్"



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:** ఆమదాలవలస నియోజకవర్గం లో శ్రీనివాస కళ్యాణమండపం లో ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకున్న (బి ఎల్ ఏ) ల సమావేశం పెద్ద ఎత్తున జయప్రదం అయ్యేలా సహకరించిన ఆమదాలవలస నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులకు, బూత్ లెవెల్ ఏజెంట్లకు, కార్యకర్తలకు, మరియు జగనన్న అభిమానులకు హృదయపూ ర్వక ధన్యవా దాలు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్ జిల్లా బ్యూరో తెలుగు జ్యోతి న్యూస్**పాల్గొని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఆమె శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై వివరాలు తెలుసు కొని, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే బాధితుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరంగా వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు స్పష్టం చేశారు.మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు ఇతర బాధిత వర్గాలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, వారి భద్రత, హక్కుల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రతి కేసును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. అవసరమైతే బాధితులు నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా సూచించారు

# ప్రపంచ మహాసముద్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ

-- సముద్ర పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

సముద్రాలను కాపాడటం అంటే మానవాళి భవిష్యత్తును కాపాడటమే”

-- ఆచార్య పి . శ్రీనివాస్





**తెలుగుజ్యోతి లింగంపల్లి:08 జూన్** ప్రపంచ మహాసముద్ర దినోత్సవం సందర్భంగా తారా నగర్‌లోని విద్యానికేతన్ మోడల్ హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించేందుకు, ముఖ్యంగా సముద్రాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రామాచారి అధ్యక్షత వహించగా, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ మరియు ఎట్మాస్ఫియర్ సైన్సెస్ విభాగానికి చెందిన ఆచార్య పి . శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, మనం నివసిస్తున్న భూమిపై కేవలం 29% మాత్రమే భూభాగం ఉండగా, 71% భాగం జలాలతో నిండి ఉందని వివరించారు. ఈ సముద్రాలు కేవలం నీటి నిల్వలు మాత్రమే కాకుండా, ప్రపంచ జీవావరణానికి ఆధారమైన కీలక వ్యవస్థలని తెలిపారు. సముద్రాలు వాతావరణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తూ, గ్లోబల్ ఉష్ణోగ్రతలను సమతుల్యం చేస్తాయని, అలాగే మనం పీల్చే ఆక్సిజన్‌లో గణనీయమైన భాగం సముద్ర జీవ వ్యవస్థల నుండే లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా, సముద్రాలు కోట్లాది ప్రజలకు ఆహారం, ఉపాధి, జీవనాధారం అందిస్తున్నాయని చెప్పారు. ప్రపంచ నాగరికతలన్నీ నదీ పరీవాహక ప్రాంతాల వద్దనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. నీరు లేకుండా ఏ జీవి కూడా జీవించలేదని, నీరు అభివృద్ధికి ప్రతీక అని పేర్కొన్నారు.అయితే అభివృద్ధి పేరుతో జరుగుతున్న మానవ చర్యలు సముద్రాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామిక రసాయనాలు, చమురు లీకేజీలు, మురుగునీరు, వ్యవసాయ వ్యర్థాలు సముద్ర కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారాయని తెలిపారు. ఈ కాలుష్య ప్రభావంతో ప్రతి సంవత్సరం లక్షలాది సముద్ర జీవులు నశిస్తున్నాయని, పగడపు దిబ్బలు క్షీణిస్తున్నాయని, తిమింగలాలు, డాల్ఫిన్లు వంటి జీవులు ప్రమాదంలో పడుతున్నాయని వివరించారు. సముద్ర జీవ వ్యవస్థ దెబ్బతింటే దాని ప్రభావం నేరుగా మానవ జీవనంపై పడుతుందని హెచ్చరించారు. జీవవైవిధ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రపంచ దేశాలు 2030 నాటికి కనీసం 30% సముద్ర ప్రాంతాలను రక్షించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ 8న జరుపుకునే ప్రపంచ మహాసముద్ర దినోత్సవం ద్వారా సముద్రాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ సంవత్సరం నినాదం “మనకు తెలిసిన ప్రపంచానికి మించి, మన సముద్రంతో కొత్త సంబంధం: పునఃసమీక్షించడం” అని తెలిపారు. సముద్రాల రక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను సరైన విధంగా పారవేయడం, బీచ్ శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనడం, నీటి వనరులను సంరక్షించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా పెద్ద మార్పుకు దారి తీస్తాయని అన్నారు. అదేవిధంగా, సముద్ర సురక్షిత ప్రాంతాలను విస్తరించడం, సముద్ర జీవవైవిధ్యాన్ని రక్షించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, సముద్ర కాలుష్యాన్ని నియంత్రించడం వంటి అంశాల్లో సమిష్టి కృషి అవసరమని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా పర్యావరణ సందేశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. “ఒక సముద్రం -- ఒక వాతావరణం -- ఒక భవిష్యత్తు” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని సముద్రాలను కాపాడాలని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో మంచి చైతన్యాన్ని కలిగించి విజయవంతంగా ముగిసింది

# అమీన్‌పూర్. లింగంపల్లి రహదారిపై టిప్పర్ల రాజ్యం..! ప్రజల ప్రాణాలతో చెలగాటమా..





రాత్రివేళ ప్రయాణం అంటే భయం.. వెంటనే స్పందించాలని అధికారులను కోరుతున్న స్థానికులు

**అమీన్‌పూర్, జూన్ 8: తెలుగు జ్యోతి** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్‌పూర్ నుంచి లింగంపల్లి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ వాహనాల పార్కింగ్ స్థలంగా మారిపోయిందనే ఆరోపణలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో రాత్రి వేళల్లో టిప్పర్లు, లారీలు, ఇతర భారీ వాహనాలు రహదారికి ఇరువైపులా నిలిపివేయడంతో సాధారణ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల కథనం ప్రకారం, రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయాందోళనలకు గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల కారణంగా రహదారి వెడల్పు తగ్గిపోవడంతో కార్లు, బైకులు, ఆటోలు సైతం ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని చెబుతున్నారు. ఒకవైపు చీకటి, మరోవైపు రహదారిపై అడ్డంగా నిలిచిన టిప్పర్లు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయని అంటున్నారు. “ఈ రహదారి ప్రజల కోసం ఉందా.. లేక టిప్పర్లు నిలిపివేయడానికి మాత్రమే ఉందా..?” అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. హెచ్‌పీ పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతం మొత్తం భారీ వాహనాల నిల్వ కేంద్రంగా మారిపోవడం వెనుక ఎవరి అనుమతులు ఉన్నాయో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. నరేంద్ర కాలనీ, లాలాబాయి కాలనీ, ఆర్‌ఆర్ ఓం, చక్రపురి కాలనీ, నవ్య సుప్రజ హోమ్స్ తదితర కాలనీలకు చెందిన వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారిని ఉపయోగిస్తున్నారు. అయితే వారి భద్రత కంటే భారీ వాహనాల సౌకర్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, “ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..? ప్రాణనష్టం జరిగిన తర్వాతే చర్యలు తీసుకుంటారా..? ప్రజల ప్రాణాలకు విలువ లేదా..?” అంటూ ప్రశ్నిస్తున్నారు. రహదారిపై నిలిపిన భారీ వాహనాల వల్ల ఎప్పుడైనా ఘోర ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అప్రజలు మరో కీలక అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఉండగా రహదారులనే పార్కింగ్ యార్డులుగా ఎందుకు ఉపయోగిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు, సంబంధిత విభాగాలు ఇప్పటికైనా సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి రహదారులపై నిలిపే టిప్పర్లు, లారీలను వెంటనే తొలగించాలని, ప్రజలకు సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అమీన్‌పూర్. లింగంపల్లి రహదారిపై అక్రమంగా నిలిపిన టిప్పర్లు, లారీలను తక్షణమే తొలగించాలి. రాత్రి వేళల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. లి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాహనాలపై జరిమానాలు విధించాలి. లి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. లి ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి ప్రజల ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత మున్సిపల్, ట్రాఫిక్, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు కాకుండా, ప్రమాదాన్ని ముందుగానే నివారించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి ప్రజల కోసం ఉండాలి గానీ, భారీ వాహనాల పార్కింగ్ స్థలంగా మారకూడదని స్పష్టం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతున్న అమీన్‌పూర్.లింగంపల్లి రహదారి సమస్యపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారో వేచి చూడాలి.

# చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలంకు జన్మదిన శుభాకాంక్షలు

తెలిపిన సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్


పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్,



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 8** నందిగామ మండలంలోని చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్ కలిసి చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా మంకాల శ్రీశైలం గుర్తింపు పొందారని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, అవసర సమయంలో ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించే వ్యక్తిత్వంతో ఆయన ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంకాల శ్రీశైలం మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, బండోనిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, గుండాల సాములయ్య, నందిగామ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, చేగుర్ వార్డు సభ్యులు పబ్బే పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, వెంకమ్మగూడ వార్డు సభ్యులు చిర్ర నర్సింలు, నందిగామ వార్డ్ నెంబర్ శివ కుమార్ గౌడ్, సి కృష్ణ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, అడ్వకేట్ బుగ్గ శ్రావణ్, మంగలి మహేష్, ప్రవీణ్, నందిగామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెంజర్ల గ్రామ పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు

అద్దె ఇళ్ల బాధలకు శాశ్వత పరిష్కారం: గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 8** పేద కుటుంబాలకు అద్దె ఇళ్ల నుంచి విముక్తి కల్పించి, సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆశాకిరణంగా మారిందని చెప్పారు. ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అనంతరం ఇంటి ఆడపడుచు బ్యాగరి చంద్రమ్మకు సంప్రదాయబద్ధంగా సారే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్, వార్డు సభ్యులు కమ్మరి వేదాంతచారి, ఆర్. రాములు, కే. మైబుజ్జి, మాధవి, అర్బాస్, మంద కుమార్, రమాదేవి, దేశాల శారద, కే. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సదానంద చారి నీ పరామర్శించిన రఘునందన్ రావు ,దేశ్ పాండే.



**తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి జూన్ 8 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం పుల్కల్ గ్రామ వాస్తవ్యులు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సదానంద చారి నీ పరమశిక్షణ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే, వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 233 రూ. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజావాణిలో ఫిర్యాదు:ఆకుల సతీష్





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 8** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నిజాంపేట సర్కిల్ బాచుపల్లి మండలం నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 233/24, 233/25, 233/26 , 233/27లలో ఉన్న సుమారు 14 ఎకరాల 500 కోట్ల విలువైన ప్రభుత్వ లావణి పట్టా భూములను కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, ప్లాటింగ్ మరియు ప్రైవేట్ వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కొందరు రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తులు సంబంధిత అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఫిర్యాదుదారులు డబ్ల్యూ పి నెంబర్ 13469అప్ 2011లో రెవెన్యూ అధికారులు హైకోర్టుకు సమర్పించిన వివరాలను ప్రస్తావిస్తూ, ప్రొసీడింగ్స్ నెం. ఏ/1741/2008, తేదీ: 10-03-2010 ద్వారా సర్వే నంబర్లు 233/24, 233/25 మరియు 233/26లలోని సుమారు 12 ఎకరాల భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, 06-04-2026 తేదీన తహసీల్దార్/ఎంఆర్వో కార్యాలయం జిల్లా యంత్రాంగానికి పంపిన అధికారిక నివేదికలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు అవసరమని సూచించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇంకా, జీవో ఎంఎస్ నంబర్ .166 శీట 2020కు సంబంధించిన ప్రభుత్వ పరిశీలనలు, అలాగే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న సంబంధిత వ్యాజ్యాలు మరియు ప్రభుత్వ భూముల స్థితిగతులపై ఉన్న న్యాయపరమైన వివాదాలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా, నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన డాక్యుమెంట్ నెం.16562/2025, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కుత్బుల్లాపూర్ ద్వారా జరిగినట్లు పేర్కొంటున్న రిజిస్ట్రేషన్ల చట్టబద్ధతపై కూడా సమగ్ర విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ భూములపై కొనసాగుతున్న జేసీబీ పనులు, భూసమీకరణ, ప్లాటింగ్, నిర్మాణ కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమ ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి చెందిన వందల కోట్ల రూపాయల విలువైన భూములను కాపాడేందుకు అవసరమైతే హైకోర్టు మరియు సుప్రీంకోర్టులో అప్పీలు, రివ్యూ పిటిషన్లు దాఖలు చేసి ప్రభుత్వ హక్కులను పరిరక్షించాలని కూడా ఫిర్యాదులో కోరారు. నిజాంపేట్ ప్రవేశ ద్వారం వద్ద ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ విలువైన ప్రభుత్వ భూములను భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, మినీ స్టేడియం, పార్కు లేదా ఇతర ప్రజా అవసరాల కోసం పరిరక్షించాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి.బి. శ్రీనివాస్, ఎల్ల స్వామి, పాండు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు భారీ జనసమూహంతో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ సమస్యలపై సీఎంకు వినతి పత్రం అందజేసిన కొలన్ హనుమంతరెడ్డి**

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 8** శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్లో బాచుపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం, మియాపూర్ ఫ్లేఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన చేయడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి. జెండా ఊపి వాహనాలను తరలించారు. సభా ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతం అవుతు కార్యాలయాలకు సరైన సమయానికి ఉద్యోగానికి వెళ్ళడానికి ఇబ్బంది పడే ఉద్యోగులకు, వివిధ పనులకు వెళ్లే ప్రజలకు బాచుపల్లి ఫ్లే ఓవర్ బ్రిడ్జి ఎంతో ఉపయోగపడుతుందని ఆ బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. బ్రిడ్జి ప్రారంభం కావడంతో మియాపూర్ నుండి గండి మైసమ్మ వెళ్లేవారికి బాచుపల్లి సర్కిల్ దగ్గర ఉన్నటువంటి ట్రాఫిక్కు కష్టాలు తీరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# క్రికెటర్ నవీన్ మానిత్ ను అభినందించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**క్రికెట్ లో మరింతగా రాణించేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని క్రికెటర్ మానేత్ కు హామీ ఇచ్చిన జగ్గారెడ్డి.**

**సంగారెడ్డి తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 8 సంగారెడ్డి ప్రతినిధి.** క్రికెట్ లో మరింతగా రాణించేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని క్రికెటర్ మా అనిత్ కు హామీ ఇచ్చిన జగ్గారెడ్డి. సంగారెడ్డి పట్టణానికి చెందిన వర్తమాన క్రికెటర్ నవీన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మా అనిత్ ప్రతిభను మానిత్ తండ్రి కాంగ్రెస్ నాయకుడు ఫిజియోథెరపిస్టు అయినా డాక్టర్ మధు ద్వారా తెలుసుకున్న ఆయన భవిష్యత్తులో మంచి క్రికెటర్ గా ఎదగడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మానిత్ ఇంకా మెరుగైన ఆ శిక్షణ పొందడానికి వేరువేరు టోర్నమెంటులో ఆడడానికి అయ్యే పూర్తి ఖర్చులను తానే భరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని క్రికెట్ టోర్నమెంట్లు ఆడి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. జాతీయస్థాయిలో రాణిస్తున్న 18 ఏళ్ల నవీన్ మా అనిత్ ఇంటర్ పూర్తి చేశాడు. చిన్నప్పటినుండి క్రికెట్ మీద ఉన్న ఇష్టంతో కష్టప డిఆడుతూ రాణిస్తు న్నాడు.



**జాతీయస్థాయిలో ప్రతిభ**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐ తరపున 20 24 బి ఆర్ లో, పాట్నాలో, జరిగిన అండర్, 17 జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున ఆడాడు. 20 26లో చండీస్ గడ్ లో జరిగిన అండర్ 19 జాతీయ పోటీల్లో కూడా పాల్గొని రాణించాడు. వెంకటస్వామి గోల్డ్ కప్ సీనియర్ లెగ్ లో మెదక్ జిల్లా తరఫున మహబూబ్నగర్ జట్టుపై ఆప్సెంచర్ చేశాడు. ఢిల్లీలోని ఒక ప్రముఖ క్లబ్ తరఫున ఆడుతూ అద్భుతమైన సెంచరీ చేశాడు ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్ సి ఎ లింక్స్లో స్పార్టీ క్లబ్ తరఫున ఆడుతూ టి20, వన్డే, టుడే మ్యాచ్ లు వాడుతున్నాడు. కోచ్ లా శిక్షణలో రాటు తేదీ. ఆరవ తరగతి నుంచి ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో కోచ్ చంద్రమౌళి, ఇనాష్ల దగ్గర మా అనిత్ క్రికెట్ నేర్చుకున్నాడు. హెచ్సిఏ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్రెడ్డి ఉత్సాహంతో మరింతగా ఎదిగాడు. ప్రస్తుతం హైదరాబాద్లోని ఇగ్బాల్ క్రికెట్ అకాడమీలో కోచ్ ఇగ్బాల్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు. ఈ అభినందన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, మాజీ క్రికెటర్ రఘు తదితరులు పాల్గొని మా అనిత్ ను అభినందించారు. జగ్గారెడ్డి ఇచ్చిన మద్దతుతో మాణిక్ మరిన్ని ఉన్నత శిఖరాలను ఆదోనించాలని కీడు అభిమానులు వాషాభావం వ్యక్తం చేశారు.

# ధర్మే రక్షణే మన కర్తవ్యం హిందూ ఐక్యతే మన బలం.

**హిందూ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు మహా హిందూ సమ్మేళనానికి తరలిరండి.**

**హిందుత్వం మన గర్వం.. ఐక్యతే మన శక్తి.**




**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 8 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం కోసం, సంస్కృతి కోసం సమాజ శ్రేయస్సుకోసం అందరం ఒకటవుదాం అని తెలియజేశారు. మన మూలాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు తరాలకు సంస్కృతి వారసత్వాన్ని అందిద్దాం అన్నారు. హిందూ సమాజ ఐక్యతకు ప్రత్యేకగా మహా సింధు సమ్మేళనంలో పాల్గొనండి అన్నారు.

# ప్రజాసేవలో ముందుండే నాయకుడు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్



నందిగామ మండల పరిధిలో చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం జన్మదిన సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ప్రజాసేవల పట్ల అంకితభావంతో పనిచేస్తూ చేగూర్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న సర్పంచ్ మంకాల శ్రీశైలం మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న శ్రీశైలం నాయకత్వం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాన్క స్వాతి సురేష్, పబ్బే పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విజయం సాధించినప్పటి నుంచి ఎండి అన్వర్ బాయ్ నిరంతరం కృషి చేస్తున్నారు.



**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 8 సంగారెడ్డి ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మున్సిపాలిటీ ,34వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎండి అన్వర్ బాయ్ ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన సహకారంతో ఇప్పటికే సుమారు 10 నుంచి 15 వివాహాలు విజయవంతంగా జరిగాయి. వివాహాలు విజయవంతంగా సాగాయి. దీంతో అనేక అర్హత కలిగిన కుటుంబాలకు ఊరట, ఆనందం లభించింది. ఇది ఒకసారి చేసే కార్యక్రమం కాదు, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిరంతర నిబద్ధతకు నిదర్శనం. ఇంకా అనేక కుటుంబాలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారూ. అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో అన్వర్ బాయ్ ముందుకు సాగుతున్నారు. ఆయన నమ్మకం చాలా సులభమైనది. నాయకత్వం అంటే వేదికలపై హామీలు ఇవ్వడం కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పులు తీసుకురావడమే ఆయన దేయం. తాను స్వయంగా సంపాదించిన డబ్బుతో ప్రజలకు సహాయం చేస్తూ, అన్వర్ భాయ్ నిజమైన ప్రజాసేవకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సహకారంతో జరిగిన ప్రతి వివాహం, ఆదుకున్న ప్రతి కుటుంబం పరిష్కరించిన ప్రతి సమస్య 34 వ వార్డు ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

# సంగారెడ్డి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం పై సమన్వయకర్తల సమావేశం





**తెలుగు జ్యోతి న్యూస్ సోమవారం జూన్ 8 సంగారెడ్డి ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం పై సమన్వయకర్తల సమావేశం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల సమన్వయకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమిం చిన పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ చంద్ర గౌడ్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన కార్యచరణ పై సమన్వయకర్తలతో విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తప్పుడు హామీలు, అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్తూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈసారి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలాన్ని చాటాలని సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి పట్టణ సమన్వయకర్తలు, ఎం ఏ అకీమ్, వెంకటేశ్వర్లు, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, తోపాటు నలుగురు సభ్యులు, సంగారెడ్డి మండల సమన్వయకర్తలు చక్రపాణి తో పాటు నలుగురు సభ్యులు, కంది మండలం సమన్వయకర్తలు చక్రపాణి తో పాటు నలుగురు సభ్యులు, కంది మండలం సమన్వయకర్తలు మధుసూదన్ రెడ్డి , కొండల్ రెడ్డి తో పాటు ముగ్గురు, కొండాపూర్ సమన్వయకర్తలు విట్టల్ తో పాటు ఐదుగురు సభ్యులు, సదాశివపేట పట్టణ సమన్వయకర్తలు చీల మల్లన్న, కోడూరు రమేష్ తో పాటు ముగ్గురు సభ్యులు, సదాశివపేట మండల సమన్వయకర్తలు అంజనేయలతో పాటు ఏడుగురు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిసి సభ్యులు మనోహర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో వామపక్ష నేతల అరెస్టు

## -- ఎం.సి.పి.ఐ (యు), సిపిఎం తీవ్ర ఖండన

## ముఖ్యమంత్రి పర్యటనకు ముందే ముందస్తు అరెస్టులు

## -- ప్రజా సమస్యలు లేవనెత్తకుండా అడ్డుకట్ట ప్రయత్నమా






**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి:08 జూన్** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మియాపూర్‌లో వామపక్ష నాయకుల అరెస్టులు వివాదాస్పదంగా మారాయి. ఎం.సి.పి.ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్‌ను నడిగడ్డ తాండలోని తన నివాసం వద్ద మియాపూర్ పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టు చేయగా, సిపిఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణను శాంతినగర్‌లోని తన ఇంటి వద్ద నుండి చందనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇద్దరినీ పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించారు. ఈ అరెస్టులను ఎం.సి.పి.ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ నాయకులు మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై. రాంబాబు తీవ్రంగా ఖండిం చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వామపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం ప్రభు త్వ నిరంకుశ వైఖరికి నిదర్శ నమని విమర్శిం చారు. ము ఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకె ళ్లకుండా అడ్డుకో వడానికే ఈ ముందస్తు అరెస్టులు చేపట్టా రని వారు ఆరోపిం చారు. ప్రజల కోసం పోరాడే నాయ కులను అరెస్టు చేయ డం ప్రజాస్వామ్యానికి విరుద్ధ మని పేర్కొన్నారు. అరెస్టైన దశరథ్ నాయక్, కృష్ణలను వెంటనే విడుదల చేయాలని ఎం.సి.పి.ఐ (యు) డిమాండ్ చేసింది.

# గ్రేటర్‌లో టీడీపీ పోటీ...



**హైదరాబాద్** : ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది. మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగు దేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

## నిలోఫర్‌లో వైద్యులు నిరసన

**హైదరాబాద్ :** నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ, పీజీ వైద్యులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగినా అధికారులు, పోలీసులు పట్టించుకోలేదని వారన్నారు. పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చారు. వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. శని వారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడికి దిగారు. వెంటనే స్పీఎఫ్ పోలీసులకు పిర్యాదు చేసారని అన్నారు. ఎస్పీఎఫ్ పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు నాంపల్లి పోలీసులకు పిర్యాదు చేసిన ...అప్పటికి పోలీసులు పట్టించుకోకపోవడం తో పిజి వైద్యులు వీధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు.

## బోల్లారం లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్ :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున చోరీ కలకలం రేపింది. చింతల బజార్ గంగపుత్ర సంఘం వెనుక కాలనీలో ఘటన జరిగింది. ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న మహిళపై దుండగుడి దాడి జరిగింది. ముఖంపై మత్తు పౌడర్ చల్లి బంగారు పుస్తెలతాడు అపహరణ జరిగింది. బాధితురాలు రాంప్రసాద్ భార్య.. సుమారు 7 తులాల బంగారం చోరీ అయింది. సమాచారం అందుకున్న వెంటనే బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## తమను దూషించిన వారు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.**

**లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.**

తమను దూషించిన సెంట్రింగ్ కార్మిక సంఘాల పై చర్యలు తీసుకోవాలంటూ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తమైంది. పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో కార్మికులు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిర్మాణ రంగంలో రక్తాన్ని చెమటగా మార్చే కార్మికులను దళారీలు, మోసగాళ్లు అంటూ సెంట్రింగ్ కార్మిక సంఘాలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కార్మిక లోకం భగ్గుమంది.భవన నిర్మాణ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడితే సహించేది లేదని మేస్త్రీల సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉదయం నుంచే వాతావరణం వేడెక్కింది. తమను దుర్భాషలాడిన సెంట్రింగ్ సంఘాల వారికి వ్యతిరేకంగా కార్మికులు రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప కాలనీ భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీల సంఘం అధ్యక్షుడు తిరుమలయ్య మాట్లాడుతూ... రాత్రింబవళ్లు కష్టపడి భవనాలు నిర్మించే కార్మికులను కొందరు నోటికొచ్చినట్లు దూషించడం దారుణమన్నారు.ఈ నిరసన కేవలం కాలనీకే పరిమితం కాదని, రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ధర్నాకు మద్దతుగా ఈ ర్యాలీ చేపట్టామని నేతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేస్త్రీల సంఘం పెద్దలు, కార్మిక సంఘాల నేతల సూచనల ప్రకారం... న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే నిర్మాణ పనులన్నింటినీ బంద్ చేసి నిరసనను ఉధృతం చేస్తామని కార్మిక నేతలు ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అవునా నిర్మాణ కార్మికుల మేస్త్రి సంఘం ఉపాధ్యక్షుడు కీల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీను, కోశాధికారి ఈ. ఉపేందర్, ప్రచార కార్యదర్శి ఎం. శేఖర్ మరియు కమిటీ సలహాదారులు ఎస్.కె. ఆలీ భాయ్, సైదులు, డి.వి. కృష్ణ మరియు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.110 కోట్లు కేటాయించగా, అందులో తొలి విడతగా రూ.50 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సోమవారం అంబేద్కర్ భవన్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల్లో నిర్మించనున్న ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించే కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని భట్టి తెలిపారు. ఇందులో శిక్షణ తరగతులు, ఆధునిక డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు, యువతకు విజ్ఞానాన్ని పంచుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యా, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు.అదే విధంగా, నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్‌ను ఆధునికీకరిస్తున్నామని, దానికి “బాబు జగ్జీవన్ రామ్ భవన్”గా నామకరణం చేయనున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకర విద్యాలయ స్కూల్ తొలగించాలి.

శక్తి సాయి నగర్ లో శంకర విద్యాలయ స్కూల్ ఏ యూనిట్ ఆఫ్ శాండిల్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్ ను తక్షణమే కాలనీ నుంచి తొలగించాలని శక్తి సాయి నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం శంకర విద్యాలయ స్కూల్ ఎదుట కాలనీవాసులు పెద్ద ఎత్తున చేరి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి స్కూలు ఇక్కడ ఏర్పాటు చేయొద్దని పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి డీఈఓ, మండల అధికారి ఎంఈఓ కు సైతం ఫిర్యాదులు చేసినట్లు వివరించారు. తాము ఎన్ని ఫిర్యాదు చేసినా కూడా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. స్కూల్ ని ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కాలనీలో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని నిర్మించిన భవనంలో కమర్షియల్ గా స్కూల్ ఏర్పాటు చేయడం కూడా చట్ట విరుద్ధమని దీనిపైన కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్కూలును కాలనీ నుంచి తీసివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున కాలనీవాసులు అందరం నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజుల యువజన సమ్మేళనం జరగనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ హాలులో యువజన సమ్మేళనం జరగనుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కక్రోజ్ పార్టీ పేరుతో యూత్ నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ సమ్మేళనంలో యువజన సమస్యలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు కార్యచరణ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువత భవిష్యత్ పై దృష్టి పెట్టటడంలేదు. ప్రభుత్వం రంగంలో 60లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. రైల్వేస్ లో 10లక్షల ఖాళీలు ఉన్నాయి. రాజీవ్ యువ వికాసం ప్రకటించి దానికి నిధులు కేటాయించటం లేదు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎస్సీ ఎస్టీసంక్షేమం నిర్వీర్యం అయ్యాయని ఆయన ఆరోపించారు..

# కేంద్రంపై సమరమే

-మొదటిపేజీ తరువాయి

ఇకపై ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని నిర్ణయానికి వచ్చారు. తదుపరి సమావేశం ఆగస్టులో హైదరాబాద్‌లో జరుగనుంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమా వేశాల్లో సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు.

**ఐక్యతను బలోపేతం చేసుకోవాలి**

మోదీ ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ఎదుర్కొనేందుకు కూటమి ఐక్యతను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని మల్లికార్జున ఖర్గే చెప్పారు. దేశంలో రాజ్యాంగంపై దాడి కొనసాగు తోందని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి పాల కులు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ధ్వజమె త్తారు. కూటమి సమావేశంలో ఆయన ప్రారంభోపన్యా సం చేశారు. మోదీ పాలనలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని, కొత్త పెట్టుబడులు రావడం లేదని, నూతన ఉద్యోగాల కల్పన జరగడం లేదని చెప్పారు. పరీక్షల వ్యవస్థలో అక్రమాలు లక్షలాది మంది యువత ఆశలను, ఆకాంక్షలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. 2026 ఏప్రిల్ 17న డీలిమిటేషన్‌పై మోడీ ప్రభుత్వ బిల్లులను ఓడించడానికి లోక్‌సభలో ప్రతిపక్షాలు గొప్ప ఐక్యతను ప్రదర్శించాయని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ పేరిట కోట్లాది మంది పౌరుల నుంచి ఓటు హక్కును లాగేసుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలపై కేంద్రం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.

**విదేశాంగ విధానంలో ప్రభుత్వం రాజీ**

నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, కొత్త పెట్టుబడులు రాకపోవడంతో ఆర్థిక వ్యవస్థ మందగించిందని కూటమి నేతలు పేర్కొన్నారు. కొన్ని రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. దీనివల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పరీక్షల వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని విమర్శించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకోవాలని కూటమి పక్షాలు పట్టుబట్టాయి. దశాబ్దాలుగా దేశం పటిష్టంగా పాటిస్తున్న సంప్రదాయ విలువల నుంచి మోదీ సర్కార్ పక్కకు జరిగిందని, విదేశాంగ విధానంలో పూర్తిగా రాజీ పడిందని విపక్షాలు ఆక్షేపించాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బలహీన వర్గాలపై దాడులు ఆగడం లేదని మండిపడ్డాయి.

**హాజరైన 23 పార్టీల నేతలు**

విపక్ష కూటమి భేటీకి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, ఎన్సీపీ నేత సుప్రియా సూలే, సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ అగ్రనేత డి.రాజా, స్వతంత్ర ఎంపీ కపిల్ సిబల్ తదితరులు హాజరయ్యారు. శివసేన(యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వర్చువల్‌గా పాల్గొన్నారు. మొత్తం 23 పార్టీల నాయకులు ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. 2024 జూన్ 1న ఢిల్లీలో ఖర్గే నివాసంలో ఇండియా కూటమి ఆరో సమావేశం జరిగింది. ఆ తర్వాత సోమవారం అగ్రనేతలంతా ఒకే వేదికపైకి వచ్చారు. విపక్షాలన్నీ కలిసికట్టుగా ముందుకు సాగడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పష్టం చేశారు.

**డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ గైర్హాజరు**

సార్వత్రిక ఎన్నికల తర్వాత తొలిసారిగా సమావేశమైన విపక్ష కూటమిలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఈ కీలక భేటీకి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ హాజరు కాకపోవడం గమనార్హం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, డీఎంకేల మధ్య దూరం పెరిగింది. ఇకపై తాము ఇండియా కూటమిలో భాగస్వామి కాదని డీఎంకే తాజాగా ప్రకటించింది. ఆమ్ ఆద్మీ పార్టీ గతంలోనే ఇండియా కూటమికి దూరమైంది. కాంగ్రెస్ మిత్రపక్షమైన తమిళగ వెట్రి కళగం(టీవీకే) నేతలు కూడా ఈ భేటీకి హాజరుకాలేదు.

**రాహుల్‌కు వ్యతిరేకంగా పోస్టర్ల కలకలం**

ఢిల్లీలోని అక్బర్ రోడ్డులో సోమవారం ఉదయం రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు కలకలం రేపాయి. రాహుల్ గాంధీకి నిలకడ లేదంటూ శరద్ పవార్ అన్నట్లుగా ఆ పోస్టర్లలో ముద్రించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని పోస్టర్లను చించివేశారు. వీటిని ఎవరు ఏర్పాటు చేశారన్న దానిపై స్పష్టత రాలేదు.

**ఐదు అంశాలపై అంగీకారం: ఖర్గే**

దేశంలో అస్థిర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, ప్రజా సంబంధిత అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్ చేశారు. సోమవారం ఇండియా కూటమి భేటీ అనంతరం రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీతోపాటు ఇతర నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదు అంశాలపై తాము అంగీకారానికి వచ్చిననట్లు తెలిపారు. ఎస్ఐఆర్‌లో అక్రమాలు, ఓట్ల లూటీ, ఎన్నికల్లో అవకతవకలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయబోతున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి కేంద్రం వెంటనే అఖిలపక్ష భేటీ నిర్వహించాలని తేల్చిచెప్పారు. ఇకపై ప్రజలకు సంబంధించిన అనేక అంశాలను లేవనెత్తబోతున్నామని, దీనికి కూటమి పార్టీలు ఏకగ్రీవంగా అంగీకరించాయని ఖర్గే పేర్కొన్నారు. రాబోయే వర్షాకాల సమావేశాల్లో సమన్వయంతో పనిచేస్తామని, ప్రతిరోజూ ఉదయం విపక్ష నేత చాంబర్‌లో తమ భేటీ జరుగుతుందని వెల్లడించారు.

**ప్రధానమంత్రి అభ్యర్థిగా రాహుల్ గాంధీ**

2029 లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరును ప్రకటించాలని శివసేన(ఉద్ధవ్) నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ సోమవారం సూచించారు. బీజేపీ వ్యతి రేక కూటమి ఐక్యంగా ఉందని, రాహుల్ గాంధీ నాయకత్వంలోనే భవిష్యత్ వ్యూహాన్ని నిర్ణయించుకుంటామని తెలి పారు. ప్రధానమంత్రి అభ్యర్థిని ముందుగానే ప్రకటించి రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవాలని చెప్పారు. అవినీతిపరులను, దోపిడీదార్లను అధికారం నుంచి దించేయడమే ప్రజల ఎజెండా అని స్పష్టంచేశారు.

# సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

ప్రపంచ సంక్షోభం కారణంగా ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యంగా మారిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల కేంద్రం కూడా బాధపడుతోందని, అలాగే విచారం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. ఇంధన రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో విలేకరులతో జరిగిన సంభాషణలో ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**'ప్రపంచం తీవ్రమైన సంక్షోభాలతో సతమతమవుతోంది'**

"గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల మేము కూడా చాలా బాధపడుతున్నాం, విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ మమ్మల్ని విమర్శించే ముందు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్త పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రపంచం తీవ్రమైన సంక్షోభాల మధ్య సతమతమవుతోంది. రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయి. ఎల్‌పీజీ, పెట్రోల్/డీజిల్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సేకరణ వనరులను పెంచడానికి ప్రయత్నిస్తోంది. భారత్‌కు చాలా దూరంలో ఉన్న దేశాల నుంచి కూడా గ్యాస్, ఇంధన సేకరణ జరుగుతోంది. రవాణా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మూల ధర కూడా అధికంగా ఉంది. అలాగే 40-45 రోజుల రవాణా సమయం కారణంగా బీమా ఖర్చులు



కూడా పెరిగాయి. కాబట్టి సామాన్యుల గురించి మాకూ ఆందోళన ఉంది. కానీ అదే సమయంలో గ్యాస్ ధరల పెంపు అనివార్యంగా మారింది. "

**అధికార పార్టీలో తీవ్ర అసంతృప్తి : ప్రహ్లాద్ జోషి**

అలాగే కన్నడనాట రాజకీయాలపై కూడా ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి, వర్గపోరుతో సతమతమవుతోందని ఆరోపించారు. అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంత్రి రాజీనామా చేశారని, మరికొందరు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. డీకే సర్కార్ పాలన అంత సవ్యంగా లేదని ఈ పరిస్థితులే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

**పెరిగిన గ్యాస్ ధర**

ప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యయాలు పెరిగి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర సిలిండర్‌కు రూ. 29 మేర పెంచింది కేంద్ర ప్రభుత్వం. గత మూడు నెలల్లో ఎల్‌పీజీ ధర పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం కలిగి అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 7న సిలిండర్‌పై రూ. 60 పెంచింది. మళ్లీ జూన్ 7న గ్యాస్ సిలిండర్ రేటును పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. తాజా రేటు పెంపునకు ముందు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు విక్రయించే ప్రతి ఎల్‌పీజీ సిలిండర్‌పై సుమారు రూ. 703 నష్టాన్ని చవిచూస్తున్నట్లు అంచనా.

**గ్యాస్ రేటు పెంపును సమర్థించుకున్న కేంద్రం**

కాగా, వంట గ్యాస్ ధరల పెంపును సమర్థించుకుంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో అవాంతరాల తర్వాత ఎల్‌పీజీ ధర గణనీయంగా పెరిగినా ప్రపంచంలో అతి తక్కువ ధర మన దేశంలోనే ఉందని వెల్లడించింది. ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరాకు రూ. 1,600కుపైగా ఖర్చవుతోందని పేర్కొంది. సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్‌తో ముడిపడి ఇది మారుతుంటుందని వెల్లడించింది. హర్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయాల వల్ల గల్ఫ్ ప్రాంతం నుంచి సరఫరా తగ్గడంతో ఫిబ్రవరి నుంచి గ్యాస్ ఈ ప్రామాణిక ధర సుమారు 46 శాతం పెరిగిందని చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల కంటే తక్కువ ధరకే భారత్‌లో వంట గ్యాస్ దొరుకుతోందని స్పష్టం చేసింది.

# అంగీకారంతో కూడిన శారీరక సంబంధం చెడు ప్రవర్తనకు సంకేతం కాదు

మేజర్ల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పెళ్లి కాని ఇద్దరు వయోజనులు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధాన్ని కలిగి ఉండడాన్ని చెడు ప్రవర్తనగా భావించకూడదని స్పష్టం చేసింది. ప్రేమ విషయంలో నమోదైన ఒక క్రిమినల్ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అలాగే కేసులో తెలంగాణ పోలీస్ నియామక మండలికి కీలక ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో పరిగణించి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. కేసు వివరాల ప్రకారం, పిటిషన్ దారుడు తన పొరుగింటి యువతితో కొన్నేళ్ల పాటు ప్రేమ సంబంధం కొనసాగించాడు. ఇద్దరి మధ్య ఉన్న ఆ సంబంధం తర్వాత వివాహ సంబంధంగా మారలేదు. దీంతో 2014లో వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి మోసం చేశాడంటూ అతడిపై కేసు నమోదైంది. అయితే తర్వాత ఇరువురు పరస్పర అంగీకారంతో రాజీకి వచ్చారు. 2015లో లోక్ అదాలత్‌లో ఆ వివాదం పరిష్కారమైంది. కేసును కొనసాగించేందుకు యువతి ఆసక్తి చూపలేదు. దీంతో వ్యవహారం అక్కడితో ముగిసింది. అయినప్పటికీ, ఆ కేసు నేపథ్యంలో అతడిపై నైతిక అపరాధం (మోరల్ టర్పిట్యూడ్) ముద్ర పడిందని భావించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు నియామకాన్ని రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ అభ్యర్థి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి అతడి వాదనను సమర్థిస్తూ నియామకాన్ని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. ఆ తీర్పును సవాలు చేస్తూ అధికారులు అప్పీల్‌కు వెళ్లగా, చివరకు సుప్రీంకోర్టు కూడా అభ్యర్థికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

వివాహంతోనే ప్రేమ ముగియాలనే నియమం లేదు!

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ప్రేమ సంబంధం వివాహంతోనే ముగియాలనే నియమం లేదని పేర్కొంది. కేవలం వివాహం జరగలేదనే కారణంతో ఒక వ్యక్తి మరొకరిని మోసం చేశాడని తేల్చేయడం సరికాదని స్పష్టం చేసింది. సంబంధం విఫలమైందంటే అది తప్పనిసరిగా మోసమే అని భావించలేమని పేర్కొంది. అదేవిధంగా, సంబంధంలో బెదిరింపులు లేదా ఒత్తిడి ఉన్నట్లు ఆధారాలు ఉంటే నియామక సంస్థలు అభ్యర్థి అర్హతపై సందేహాలు వ్యక్తం చేయవచ్చని ధర్మాసనం తెలిపింది. అయితే ప్రస్తుత కేసులో అలాంటి పరిస్థితులు ఏవీ కనిపించలేదని పేర్కొంది. యువతితో బలవంతంగా రాజీ ఒప్పందం చేసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

చట్టపరమైన పరిమితుల్లోనే!

క్రిమినల్ న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తిపై ఆరోపణలు నిరూపితమయ్యే వరకు అతడిని నిర్దోషిగానే పరిగణిస్తామని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఆరోపణలు ఉన్నాయనే కారణంతోనే అతడిని దోషిగా చూడలేమని తెలిపింది. ముఖ్యంగా మోసం జరిగిందా లేదా అనే విషయాన్ని సంబంధిత బాధితురాలు మాత్రమే వివరించగలదని పేర్కొంది. ఈ కేసులో యువతి స్వయంగా కేసును కొనసాగించేందుకు ఆసక్తి చూపకపోవడం, ఎలాంటి సాక్ష్యాలు సమర్పించకపోవడం, పైగా రాజీకి అంగీకరించడం వంటి అంశాలను ధర్మాసనం ప్రస్తావించింది. అలాంటి పరిస్థితుల్లో నియామక అధికారులు తమంతట తామే ఊహాగానాలు చేసి అభ్యర్థి వ్యక్తిత్వంపై చెడు అభిప్రాయం ఏర్పరచుకోవడం సమంజసం కాదని స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అంశాలను చట్టపరమైన పరిమితుల్లోనే పరిశీలించాలని సుప్రీంకోర్టు సూచించింది. చట్టం నిషేధించని వ్యక్తిగత సంబంధాలను ఆధారంగా చేసుకుని ఒకరి ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడం సరైంది కాదనే సందేశాన్ని ఈ కేసులో తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చింది.

## మృత్యువలయంగా విశాఖ స్టీల్ ప్లాంట్..!

-మొదటిపేజీ తరువాయి

సరిగ్గా 14 ఏళ్ల క్రితం ఇదే జూన్ నెలలో 13వ తారీఖున చోటు చేసుకున్న స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆక్సిజన్ ప్లాంట్ వద్ద పేలుడు సంభవించి 19 మంది దుర్మరణం చెందారు. ఆ సమయంలో పలువురు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆక్సిజన్ పైప్‌లైన్‌లో ఒత్తిడి ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోవడం వల్ల పైప్‌లైన్ పేలిపోయి, భారీగా మంటలు వ్యాపించాయి. ఆక్సిజన్ సరఫరాలో సాంకేతిక సమస్య ఉండటంతో, అధికారులు మరియు కార్మికులు దానిని పరిశీలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.దాంతో అక్కడే ఉన్న పలువురు ఈ ఘోరం బారిన పడ్డారు.

మరణించిన 19 మందిలో ముగ్గురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్లు, కన్సల్టెంట్లు మరియు పలువురు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు.తీవ్ర గాయాలు: ఎందరో ఉద్యోగులు తీవ్రమైన శాతంలో కాలిపోయి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. అదే సంవత్సరం మే 1వ తేదీన కూడా స్టీల్ ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్-3 లో జరిగిన మరో పేలుడులో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు సజీవ దహనమయ్యారు. .

గతేడాది స్టీల్ మెల్టింగ్ మిషన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో హైడ్రాలిక్ ఆయిల్ లీకై మంటలు చెలరేగాయి.ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపుచేయడంతో పెనుప్రమాదం తప్పింది. కాగా ఈసారి ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన మరికొన్ని ప్రమాదాలు..**

మే 22, 2012: సింటర్ ప్లాంట్‌లో మంటలు చెలరేగడంతో, కొత్త బ్లాస్ట్ ఫర్నేస్‌కు ముడి పదార్థాన్ని తీసుకువెళ్తున్న కన్వేయర్ బెల్ట్ పూర్తిగా కరిగిపోయింది. రూ. 1 కోటి ఉత్పత్తి నష్టం.

మే 1, 2012: కొత్తగా ప్రారంభించిన బ్లాస్ట్ ఫర్నేస్ ×××లో జరిగిన పేలుడులో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు సజీవ దహనం కాగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఫిబ్రవరి 6, 2012: స్టీల్ మెల్టింగ్ షాప్ లో భారీ పరిమాణంలో వేడి లోహం ఒలికిపోవడం, రూ. 1 కోటి నష్టం

ఏప్రిల్ 10, 2011: సుమారు 140 టన్నుల ద్రవ ఉక్కును తీసుకువెళ్తున్న లాడిల్ నుండి అది కిందపడటంతో ఎస్ఎంఎస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది, రూ. 60 కోట్ల నష్టం వాటిల్లింది.

ఏప్రిల్ 14, 2011: ఎస్ఎంఎస్‌లోని కంటిన్యూయస్ కాస్టింగ్ విభాగంలో భారీ పరిమాణంలో వేడి లోహం కింద పడిపోయింది, 140 టన్నుల ద్రవ ఉక్కు నేలపై పడింది.

ఏప్రిల్ 17, 2011: ముడి పదార్థాల నిర్వహణ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం, మూడు కన్వేయర్ బెల్టులకు నష్టం, రూ. 20 కోట్ల నష్టం

మే 1, 2011: బ్లాస్ట్ ఫర్నేస్‌కు ముడి పదార్థాలను రవాణా చేసే కన్వేయర్ బెల్ట్ మెలితిరగడంతో 48 గంటల పాటు ఉత్పత్తికి అంతరాయం

జూన్ 18, 2011: కోక్ డ్రైయింగ్ కూలింగ్ ప్లాంట్‌లోని రెండు కన్వేయర్ బెల్టులలో ఒకదానిపై వేడి కోక్ పడటంతో అగ్నిప్రమాదం సంభవించింది, రూ. 15 లక్షల నష్టం


## ఇజ్రాయెల్ పై చర్యలు నిలిపివేస్తున్నాం

ఇజ్రాయెల్‌తో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌పై చేపట్టిన సైనిక కార్యకలాపాలను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు సోమవారం వెల్లడించింది. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష క్షిపణి దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే ఈ కీలక పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని హిజ్బుల్లా స్థావరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడికి ప్రతీకారంగా, ఇరాన్ ఆదివారం రాత్రి ఇజ్రాయెల్‌పై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌లోని పలు వ్యూహాత్మక లక్ష్యాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దీంతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకుని, ఇరు దేశాలు వెంటనే దాడులు ఆపాలని పిలుపునివ్వడంతో ఉద్రిక్తతలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి.

ఈ దాడులను 'బాధాకరమైన ప్రతిస్పందన'గా అభివర్ణించిన ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయం, ప్రస్తుతానికి తమ ఆపరేషన్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, భవిష్యత్తులో ఇజ్రాయెల్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా, ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లో దాడులు కొనసాగించినా మరింత తీవ్రమైన ప్రతిచర్యలు తప్పవని హెచ్చరించింది. మరోవైపు ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌పై దాడులు నిలిపివేసినట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామంతో అంతర్జాతీయ మార్కెట్లు ఊపిరి పీల్చుకున్నాయి. చమురు ధరలు తగ్గగా, స్టాక్ ఫ్యూచర్లు వృద్ధిని నమోదు చేశాయి. గత ఏప్రిల్‌లో కుదిరిన ఒప్పందం తర్వాత ఇరు దేశాల మధ్య ఈ స్థాయిలో ప్రత్యక్ష ఘర్షణ చోటుచేసుకోవడం ఇదే తొలిసారి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఇరాన్ విధించిన షరతులతో కూడిన వైఖరి వల్ల మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఇంకా పూర్తిగా సద్దుమణగలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్-అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుంది. వచ్చే జూలైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరుదేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తినప్పటికీ చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించుకుంటూ.. పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తిస్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జూలై మధ్య నాటికి ఇరుదేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలుచేసే స్థితికి చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ వాణిజ్య బంధాన్ని దెబ్బతీసుకోవద్దనే ఉద్దేశంతో ఇరుదేశాలు చర్చలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. అమెరికా ప్రస్తుతం భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ గోయల్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే జూలై మధ్యకల్లా ఇరుదేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.






## మియాపూర్‌లో మహాసభ

# ఘన విజయం

### శేరిలింగంపల్లి అభివృద్ధికి రూ. 2000 కోట్లకు పైగా పనులకు శ్రీకారం

### ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలిపిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

### సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ





తెలుగుజ్యోతి మియాపూర్ :08 జూన్

మియాపూర్ చౌరస్తాలో నిర్వహించిన భారీ బహిరంగ సభను అఖండ విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళా సోదరీమణులకు, పాత్రికేయులకు, అధికారులకు మరియు అభిమానులకు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అపారమైన ఆదరణ, విశ్వాసం ఈ సభ విజయానికి మూలకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, చైర్మన్లు, కార్పొరేటర్లు, ఉన్నతాధికారులు మరియు పోలీస్ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ చౌరస్తాలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, భారీ ఫ్లైఓవర్ ప్రాజెక్టులు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 1674.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగగా, అందులో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనే రూ. 1213.40 కోట్ల పనులు ప్రారంభం కావడం విశేషం. అదేవిధంగా ఇప్పటికే రూ. 819.50 కోట్ల పనులు పురోగతిలో ఉండగా, మొత్తం అభివృద్ధి వ్యయం రూ. 2032.90 కోట్లకు చేరుకుంది.

**ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులు**

మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ వరకు రూ. 530 కోట్లతో 6 లేన్ ద్విదిశ ఫ్లైఓవర్, అండర్ పాస్‌లు
లింగంపల్లి ఆర్ ఓ బి ఫ్లైఓవర్ రూ. 308 కోట్లు
మియాపూర్‌లో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల
ఖానమేట్‌లో రూ. 161 కోట్లతో సిఎంసీ ప్రధాన కార్యాలయం
మాదాపూర్, నానక్‌రామ్‌గూడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం కొనసాగుతున్న పనులు గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ రూ. 459 కోట్లు కాజాగుడా జంక్షన్ ఫ్లైఓవర్ రూ. 220 కోట్లు కోర్ అర్బన్ పాఠశాలలు -- రూ. 100 కోట్లు కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ -- రూ. 40.50 కోట్లు ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన వసతులు అందుతాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న పలు కీలక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అపర్ణ హిల్ పార్క్ నుండి గంగారాం హనుమాన్ ఆలయం వరకు లింక్ రోడ్, జూనియర్ మరియు డిగ్రీ కాలేజీల స్థాపన, ఉషాముళ్లపూడి రోడ్డు విస్తరణ, పలు ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇక హెచ్ ఏం డి ఏ లేఅవుట్ అనుమతులు ఉన్నప్పటికీ 22ఏ కింద రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీలకు న్యాయం చేయాలని, చందానగర్ పరిధిలోని వేమన కాలనీకి అనుమతులు ఇవ్వాలని, బఫర్ జోన్ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గాంధీ ప్రస్తావించిన ప్రతి సమస్యను సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశం లభించిందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.




Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223